# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023
JANAGAON
పేజీలు : 12
PAGES




లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# సీఎం కేసీఆర్ పథకాలు అద్భుతం

రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం

- బతుకమ్మ చీరలతో మహిళలకు గౌరవం
- కుటుంబ పెద్దగా పేదలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి
- పాలకుర్తి నియోజకవర్గంలో కోతుల బెడద లేకుండా చేస్తా..
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- లబ్ధిదారులకు ఉపాధి హామీ బ్యాగ్‌లు, బతుకమ్మ చీరెలు, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు బతుకమ్మ చీరెలు, కల్యాణలక్ష్మి చెక్కులు, ఉపాధి హామీ బ్యాగ్‌లు, క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు అద్భుతమని, ఇక్కడ అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం లభిస్తున్నదని చెప్పారు. బతుకమ్మ చీరెలతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నిండాయని, వాటిని ప్రతి ఏటా అందుకుని పేద మహిళలు సంబురపడుతున్నారని తెలిపారు. పాలకుర్తికి 50 పడకల దవాఖాన మంజూరైందని, మూడు రోజుల్లో అందుకు సంబంధించిన జీవో విడుదల అవుతుందని పేర్కొన్నారు.

*- పాలకుర్తి రూరల్, అక్టోబర్ 4*

8



బీఆర్ఎస్ జనగామ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, పక్కన జడ్పీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి

# ప్రధాని మోదీవి దిగజారుడు మాటలు

నిజామాబాద్ సభలో వ్యాఖ్యలు సిగ్గుచేటు

- స్థాయి.. హోదా మరిచి మాట్లాడడం తగదు
- ప్రధానిగా తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి
- అడుగడుగునా రాష్ట్రంపై విషం కక్కడమే పనా?
- తీవ్రస్థాయిలో మండిపడిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- బీఆర్ఎస్ జనగామ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం
- పాల్గొన్న జడ్పీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పీ సంపత్‌రెడ్డి

8

'ప్రధాని మోదీవి దిగజారుడు మాటలు. హోదాను మరిచి రాజకీయాల కోసం నిజామాబాద్ సభలో దిగజారి మాట్లాడడం సిగ్గుచేటు. సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు విజ్ఞప్తులు చేస్తున్నా తొమ్మిదేళ్లుగా విభజన హామీలను తొక్కిపెట్టావ్. అడుగడుగునా తెలంగాణ ఏర్పాటును అవహేళన చేస్తూ.. ప్రజలను కించపరుస్తున్నావ్.. దమ్ముంటే ప్రధానిగా తెలంగాణకు ఏం మంచి చేశావో చెప్పాలి? నిధులు మంజూరు చేస్తారని ఆశపడితే దానికి భిన్నంగా తెలంగాణ సమాజాన్ని, కేసీఆర్‌ను అవమాన పరిచేలా మాట్లాడడం జుగుప్సాకరం.' అని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం జడ్పీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌తో కలిసి జనగామలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అడుగడుగునా రాష్ట్రంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.

*- జనగామ, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ)*

# ఖబడ్దార్ మోదీ..

- సర్పంచ్ స్థాయికి దిగజారి మాట్లాడావ్.. ఆది నుంచీ తెలంగాణ వ్యతిరేకివి..
- బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆగ్రహం

2లో



జనగామలో మహిళకు చీరె అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

# ఓటరు జాబితా రెడీ



- ప్రకటించిన జిల్లాల కలెక్టర్లు
- వెల్లడించిన అధికారులు
- నియోజకవర్గాల వారీగా వివరాలు

IV

జనగామ : 222492

స్టేషన్ ఘన్‌పూర్ : 236994

పాలకుర్తి : 237750

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా సిద్ధమైంది. జిల్లా ఎన్నికల అధికారుల హోదాలో కలెక్టర్లు బుధవారం తుది జాబితాను వెల్లడించగా శాసన సభ నియోజకవర్గాలవారీగా మొత్తం ఓటర్లు, మహిళలు, పురుషులు, థర్డ్ జెండర్ ఓట్ల వివరాలు ఉన్నాయి. మండలాలు, గ్రామాలు, పోలింగ్ కేంద్రాల వారీగానూ ఈ వివరాలను పొందరుపరచగా ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన బాబితాతో పోలిస్తే సగటున ప్రతి నియోజకవర్గంలో 2 నుంచి 5 శాతం దాకా ఓటర్లు పెరిగారు. తుది జాబితా విడుదల కావడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

*- వరంగల్, అక్టోబరు 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# చెట్లపొదల్లో పసికందు

- శిశువును వదిలించుకున్న పేగుబంధం
- కాపాడిన పోలీసులు.. స్థానిక ప్రభుత్వ దవాఖానలో చికిత్స
- ఎంజీఎంకు తరలింపు.. నిలకడగా ఆరోగ్యం

IV